అమృత్ తెలంగాణ
తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 137. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ శుక్రవారం.07.02.2025 పేజీలు:4, వెల:రూ.1.00


## ప్రభుత్వ ఆలోచనల మేరకు పని చేయాలి

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: పభుత్వం ఆశిస్తున్న మేరకు ఉద్యోగులుగా అందరూ పని చేయాలని తెలంగాణ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ చెవ్వూరు హరికిరణ్ అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని నాంపల్లి అబ్కారీ భవన్‌లో టీజీబీసీఎల్ అసోసియేషన్ డైరీని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్‌రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదాయాన్ని సమకూర్చే శాఖలు అవసరమైనప్పుడు రెట్టింపు శ్రమ చేయాల్సి ఉంటుందని గుర్తు చేశారు. టీజీబీసీఎల్‌లో ప్రస్తుతం ఉన్న 19 డిపోలకు, మద్యం దుకాణాలు, బార్లు సమానంగా ఉండేలా చర్యలు చేపడితే వాటిపై భారం తగ్గుతుందనీ, ఆ మేరకు అవసరమైన ప్రణాళికలు తయారు చేయాలని కమిషనర్ ఆదేశించారు. తెలంగాణలో కొత్త డిపోల ఏర్పాటు, సిబ్బంది నియామకాలు,ఇతర సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతామని హరికిరణ్ అన్నారు. ఈకార్యక్రమంలో టీజీబీసీఎల్ ఉద్యోగులు అబ్రహం, శ్యామ్, సురేందర్, వినోద్, అంశ, విజయలక్ష్మీ, జాన్సీ, వాసవి, రమణ, శ్రీనివాస్, గురువయ్య, అర్జున్‌రావు, అరుణ్‌కుమార్, అనిల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సాహిత్య చరిత్రలో దాశరథి శాశ్వతం

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: 'నా తెలంగాణ కోటి రతనాల వీణ' అని తన కవితాధారలతో ప్రజల పక్షాన నిలిచి నాటి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన దాశరథి కృష్ణమాచార్య సాహిత్య చరిత్రలో శాశ్వతంగా ఉంటారని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. హైదరాబాద్ శ్రీత్యాగరాయ గానసభ ప్రధాన వేదికపై భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో తేజస్విని కల్చరల్ అసోసియేషన్ నిర్వహణలో గురువారం విఖ్యాత కవి దాశరథి కృష్ణమాచార్య శత జయంతి మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీఅర్‌డీఎల్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస మూర్తిని జీవిత సాఫల్య పురస్కారంతో గవర్నర్ సత్కరించారు. ప్రముఖ గాయకులు స్వరకర్త కె.రామాచారికి బాల గాంధర్వ సారథి బిరుదును ప్రదానం చేశారు. అనంతరం గవర్నర్ మాట్లాడుతూ.. కళలు, సాహిత్యం నాగరిక సమాజం ప్రతీకలు అన్నారు. అన్నీ శాస్త్రీయమేనన్నారు. సైన్స్‌కు హద్దులు లేనట్టు.. కళలకు, సాహిత్యానికి సరిహద్దులు లేవని, విజ్ఞానం విశ్వవ్యాపితమని చెప్పారు.

# స్థానికమే టార్గెట్



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రతినిధులను ఆదేశించారు. రాష్ట్రంలోని మెజార్టీ పంచాయతీలను ఏకగ్రీవం చేయాలని ఆయన సూచించారు. ఆ బాధ్యతను ఎమ్మెల్యేలే తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలను ప్రజలకు చేరువ చేయాలని కోరారు. వాటికి పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాలన్నారు. సీసీ రోడ్లు, గుళ్లు, ఇతర నిర్మాణ అనుమతులు, నిధుల మంజూరు సంబంధిత విషయాల్లో మంత్రులను సంప్రదించాలని సూచించారు. నియోజక వర్గాల్లో బీసీలకు 42శాతం స్థానిక సంస్థల పదవులు కేటాయించే బాధ్యత ఎమ్మెల్యేలే తీసుకోవాలన్నారు. 90శాతానికి పైగా స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలని నాయకులను కోరారు. విభేదాలను పక్కన పెట్టి లక్ష్య సాధన వైపు సాగాలని సూచించారు. కొత్త, పాత నేతలు సమన్వయంతో ముందుకు పోవాలని సూచించారు. గురువారం హైదరాబాద్ ఎమ్‌సీహెచ్‌ఆర్‌డీలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలతో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్‌కనుగుణంగా బీసీ కులగణన చేపట్టామనీ, దీనిపై ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని విమర్శించారు. వాటిని తిప్పి కొట్టేందుకు ఉత్తర తెలంగాణలో భారీ బహిరంగ సభకు ప్లాన్ చేద్దామని సూచించారు. బీసీ కులగణనను శాస్త్రీయంగా చేపట్టామనీ, దీనిపై ప్రతిపక్షాలు లేనిపోని అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నాయని అన్నారు. ప్రతీ ఎమ్మెల్యే నియోజకవర్గాల స్థాయిలోనే కౌంటర్ అటాక్ చేయాలని సూచించారు. అదే విధంగా ఎస్సీ వర్గకరణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందనీ, దాన్ని అమలు చేసి చూపామని అన్నారు.

బీసీ సంఘాలను బీఆర్‌ఎస్ తప్పుదోవ పట్టిస్తోంది: మహేష్ కుమార్ గౌడ్

బీసీ జనాభాపై బీఆర్‌ఎస్ వాస్తవాలు తెలియక తప్పుడు ప్రచారం చేస్తోందని పీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ విమర్శించారు. బీసీ సంఘాలను ఆపార్టీ తప్పుదోవ పట్టిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కులగణనపై రాహుల్‌గాంధీతో సూర్యాపేటలో బహిరంగ సభ, ఎస్సీ వర్గీకరణపై మెదక్‌లో ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గేతో మరోసభను నిర్వహిస్తామన్నారు. బీజేపీతో మాజీ మంత్రి కేటీఆర్ లోపాయకారి ఒప్పందం చేసుకునేందుకు ఢిల్లీకి పోతున్నారని చెప్పారు. ఎమ్మెల్యేలకు ఉన్న అనుమానాలను నివృత్తి చేసినట్టు తెలిపారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో మొదటిసారిగా కులగణన చేపట్టామని గుర్తు చేశారు. రాహుల్ గాంధీ ఆశయం మేరకు పరిపూర్ణంగా సర్వే చేసి ఎవరు ఎంత సంఖ్యలో ఉన్నారో తేల్చామన్నారు. తమ పార్టీకి సంబంధించి ప్రత్యేకంగా ఎమ్మెల్యేల సమావేశం జరగలేదనీ, వారు కలిసి డిన్నర్ చేస్తే తప్పేంటి? అని ప్రశ్నించారు. ఇతర సామాజిక తరగతులపై అనుచితంగా మాట్లాడిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు షోకాజ్ నోటీసులు ఇచ్చామన్నారు. సమాధానం వచ్చాక చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమావేశంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారని తెలిపారు. ఈ సమావేశం ద్వారా ఎమ్మెల్యేలకు ఉన్న అనుమానాలు నివత్తి చేశామన్నారు. బీజేపీ పెద్దలను ప్రసన్నం చేసుకునేందుకే కేటీఆర్ ఢిల్లీ వెళ్లారని ఎద్దేవా చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించా మన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. రెండు మూడు రోజుల్లో పీసీసీ కార్యవర్గాన్ని ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు.

ఢిల్లీకి బయలుదేరిన సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు

బీసీ కులగణన, ఎస్సీ, వర్గీకరణ తదితరాంశాలపై సీఎల్పీలో చర్చించిన విషయాలను అధిష్టానం దృష్టికి తీసుకెళ్లేందుకు వీలుగా గురువారం సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, మంత్రులు తదితరులు ఢిల్లీకి బయలుదేరారు. కొంత మంది ఎమ్మెల్యేలు కూడా వారివెంట ఉన్నారు.

ఆ పది మంది దూరం


సీఎల్పీ సమావేశానికి కాంగ్రెస్‌లో చేరిన బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు దూరంగా ఉన్నారు. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకటరావు, గూడెం మహిపాల్ రెడ్డి, కాలె యాదయ్య, ప్రకాశ్‌గౌడ్, సంజరుకుమార్, కృష్ణమోహన్‌రెడ్డి, అరికెపూడి గాంధీ, పోచారం శ్రీనివాస్‌రెడ్డి హాజరు కాలేదు. వారికి అసెంబ్లీ కార్యదర్శి నోటీసులు జారీ చేయడం, కేసు సుప్రీంకోర్టులో ఉండటంతో టెక్నికల్‌గా ఏ సమస్యా రాకుండా, ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా వారు ఈ సమావేశానికి గైర్హాజరైనట్టు తెలిసింది. కాగా 56 మంది ఎమ్మెల్యేలు, తొమ్మిది మంది ఎమ్మెల్సీలు భేటీకి హాజరయ్యారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన ఫైళ్లతో సమావేశానికి హాజరయ్యారు. తనపై వస్తున్న ఆరోపణలకు ఆయన వివరణ ఇచ్చారు.

# పరీక్షా పే చర్చకు గ్లామర్



అమృత్ తెలంగాణ: న్యూఢిల్లీ: విద్యార్థుల్లో పరీక్షలంటే భయాన్ని పోగొట్టేందుకు కేంద్రం ప్రధాని ద్వారా ఏటా 'పరీక్షా పే చర్చ' కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. దీనికోసం కోట్లాది రూపాయలను ఖర్చుపెడుతోంది. అయితే ఇప్పటి వరకు మోడీ వన్‌మ్యాన్ షో నిర్వహించేవారు. అయితే ప్రధానిని చూసి విద్యార్థులకు బోరుకోడుతుందా.?లేక మోడీ చరిష్మా తగ్గుతుందా..?ఏది ఏమైనా ఈసారి గ్లామర్ జోడించి మరీ పరీక్షా పే చర్చకు మోడీ సర్కార్ సిద్ధమవుతున్నది. ఫిబ్రవరి 10న ఢిల్లీలోని భారత్ మండపం టౌన్ హాల్‌లో ఏర్పాటు చేయగా, ఎప్పటి మాదిరిగా కాకుండా ఈసారి 'పరీక్షా పే చర్చ 2025 ను కొత్త ఫార్మాట్‌లో సరికొత్తగా నిర్వహించనున్నట్టు లీకులిచ్చింది. ఈ ఏడాది ప్రధాని మోడీతో పాటు బాలీవుడ్ నటీనటులు, ఇతర రంగాల ప్రముఖులు కూడా ఇందులో పాల్గొననున్నట్టు అధికారులు వెల్లడించారు.జగ్గీ వాసుదేవ్, నటీనటులు దీపికా పడుకొనే, విక్రాంత్ మస్సే, భూమి పడ్నేకర్, దిగ్గజ బాక్సర్ మేరీ కోమ్, పారా అథ్లెట్ అవని లేఖరా, రచయిత రుజుతా దివేకర్, ఎడెల్‌వీస్ మ్యూచువల్ ఫండ్ సీఈఓ రాధికా గుప్తా, మానసిక నిపుణురాలు సోనాలీ సబర్వాల్, ఫుడ్ ఫార్మర్ రేవంత్ హిమత్‌సింగ్కా, టెక్నికల్ గురూజీ గౌరవ్ చౌదరీ వంటి ప్రముఖుల పాడ్‌కాస్ట్ ఎపిసోడ్స్‌ను ప్రదర్శించనున్నారు. వీరు తమ అనుభవాలను విద్యార్థులతో పంచుకుని వారిలో స్ఫూర్తి నింపనున్నట్టు ప్రకటించారు. బాలీవుడ్ నటి దీపికా పడుకొనే ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారు. జేఎన్‌యూలో జరిగిన దేశద్రోహంపై చర్చకు హాజరైన దీపిక పడుకొనేకు వ్యతిరేకంగా బీజేపీ శ్రేణులు పెద్ద క్యాంపెన్ నిర్వహించాయి. ఆమెను మానసికంగా క్షోభపెట్టిన బీజేపీ పాలకులు..ఇపుడు పరీక్షాపే చర్చకు పిలవటం విశేషం. ఇక పరీక్షా పే చర్చ కోసం గతేడాది డిసెంబర్ 14న రిజిస్ట్రేషన్లు ప్రారంభం కాగా జనవరి 24 ఉదయం 10గంటల వరకు వరకు దేశవ్యాప్తంగా 9.72 లక్షల మంది విద్యార్థులు,1.01లక్షల మంది టీచర్లు, 24,289 మంది తల్లిదండ్రులు రిజిస్టర్ అయినట్లు అధికారులు వెబ్‌సైట్‌లో పేర్కొన్నారు. ఈ ఈవెంట్‌లో పాల్గొనేందుకు 2500 మందిని ఎంపిక చేస్తారు. వారికి కేంద్ర విద్యాశాఖ నుంచి పీపీసీ కిట్‌లు అందిస్తారు.పరీక్షా పే చర్చలో పాల్గొనేవారిని ఎంపిక చేసేందుకు ఆన్‌లైన్ మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్న(ఎంసీక్యూ) లతో ఓ పోటీ నిర్వహిస్తారు. ఎంపికైన విద్యార్థులు ప్రధానితో నేరుగా జరిగే చర్చాకార్యక్రమంలో పాల్గొంటారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు మోడీ సమాధానమిస్తారు.విద్యార్థులకు తగిన సూచనలు చేస్తారు.

# నిషేధిత లిస్ట్‌లో ఆస్తుల్ని చేర్చే అధికారం లేదు




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ప్రయివేటు ఆస్తులను నిషేధిత జాబితాలో చేర్చే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదు. బ్యాన్డ్ లిస్ట్‌లో ప్రయివేట్ భూముల్ని చేర్చే అధికారం అధికారులకు లేదు. రిజిస్ట్రేషన్ చట్టంలోని సెక్షన్ 22ఎలోని నిబంధనలకు వ్యతిరేకంగా చేసేందుకు వీల్లేదు. ఆ నిబంధనలను ఉల్లంఘించి చేస్తే అవి చెల్లుబాటు కాబోవు. రిజిస్ట్రేషన్ చట్టం సెక్షన్ 22ఎలో పేర్కొన్న పరిధిలోని అంశాల్లోకి వస్తే తప్ప ప్రభుత్వానికి ప్రయివేట్ ఆస్తులను నిషేధిత జాబితాలో చేర్చడానికి వీల్లేదని న్యాయస్థానం చెప్పింది. ఇదే అంశంపై వింజమూరి రాజగోపాలాచారి వర్సెస్ రెవెన్యూశాఖ ముఖ్యకార్యదర్శి కేసులో హైకోర్టు ఫుల్ బెంచ్ తీర్పు చెప్పిందని గుర్తు చేసింది. రిజిస్ట్రేషన్ చట్టంలోని 22ఎ(1)లోని ఎ నుంచి డి వరకు ఉన్న క్లాజుల ప్రకారం నిషేధిత జాబితాలోని ఆస్తులను మాత్రమే రిజిస్ట్రేషన్లు చేయడానికి వీల్లేదని చెప్పింది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బాచుపల్లిలో సర్వే నెం 132/సి/ బి/1/2లోని 1.26 ఎకరాల భూమి రిజిస్ట్రేషన్ చేసేందుకు వెళ్తే రిజిస్ట్రార్ నిరాకరించారంటూ ఎస్. వెంకటసుబ్బయ్య వేసిన పిటిషన్ జస్టిస్ సీవీ భాస్కర్‌రెడ్డి గురువారం విచారించారు.. పిటిషనర్‌కు చెందిన పత్రాలను పరిశీలించి రిజిస్ట్రేషన్ చట్టం, స్టాంపుల చట్టం ప్రకారం ఆ పత్రాలు ఉంటే రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. తమ తీర్పు ఉత్తర్వులు అందుకున్న నాలుగు వారాల్లోగా ఆ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

రాధాకిషన్‌రావును అరెస్టు చేయొద్దు : హైకోర్టు

ఫోన్ ట్యాపింగ్ చేశారని పేర్కొంటూ రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ చేసిన ఫిర్యాదు మేరకు పంజాగుట్ట పోలీసులు పెట్టిన కేసులో రిటైర్డు పోలీస్ అధికారి రాధాకిషన్‌రావును అరెస్టు చేయొద్దని పోలీసులకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో నమోదైన కేసులో రెండో నిందితుడైన రాధాకిషన్‌రావును అరెస్ట్ చేయొద్దని చెప్పింది. పోలీసులతోపాటు ఫిర్యాదుదారుడు చక్రధర్‌గౌడ్‌కు నోటీసులు ఇచ్చింది. విచారణను ఈ నెల 12కి వాయిదా వేస్తూ జస్టిస్ కె లక్ష్మణ్ ఆదేశాలను జారీ చేశారు.

కేటీఆర్‌కు ఊరట

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహదేపూర్ పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసులో బీఆర్‌ఎస్ నేత, ఎమ్మెల్యే కేటీఆర్‌తో పాటు మాజీ ఎమ్మెల్యేలు గండ్ర వెంకటరమణారెడ్డి, బాల్క సుమన్‌లకు గురువారం హైకోర్టులో ఊరట లభించింది. ఈ నెల 12 వరకు అరెస్టు చేయొద్దనీ, కింది కోర్టు విచారణ హాజరీ నుంచి మినహాయింపు ఇచ్చింది. ప్రతివాదులైన పోలీసులు, ఫిర్యాదుదారు అయిన నీటిపారుదల శాఖ సహాయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వలి షేక్‌లను ఆదేశించింది. గతేడాది జూలై 26న మేడిగడ్డ బ్యారేజ్‌ను కేటీఆర్ ఇతర నాయకులు సందర్శించారు. అనుమతి లేకుండా డ్రోన్ కెమెరాతో వీడియో చిత్రీకరించారని మేడిగడ్డలోని వలిషేక్ ఫిర్యాదు చేశారు. దీనిపై నమోదైన కేసును కొట్టేయాలని కేటీఆర్ ఇతరులు వేసిన వ్యాజ్యాలను జస్టిస్ లక్ష్మణ్ విచారించారు. ప్రతివాదులు కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశించారు. విచారణను ఈ నెల 12వ తేదీకి వాయిదా వేశారు.

# కీలక నిర్ణయం తీసుకున్న తెలంగాణ ఇంటర్ బోర్డు




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: తెలంగాణలో ఇంటర్ పరీక్షల హడావుడి ప్రారంభమయింది. ప్రాక్టికల్ ఎగ్జామ్స్ మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. ఎగ్జామ్ సెంటర్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించింది. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవకతవకలు జరగకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా ప్రాక్టికల్స్ జరుగుతున్న సెంటర్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. 417 కాలేజీల్లో అద్దెకు సీసీ కెమెరాలు తీసుకున్నారు. కొన్ని కార్పొరేట్ కాలేజీల్లో ఇప్పటికే కెమెరాలు ఉన్నాయి. సీసీ కెమెరాల ఏర్పాటును వ్యతిరేకిస్తున్న కాలేజీలకు పరీక్ష కేంద్రాలు ఇవ్వడం లేదు 90 శాతం సెంటర్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య తెలిపారు. ఎగ్జామ్ సెంటర్లను కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానం చేస్తున్నామని చెప్పారు. థియరీ ఎగ్జామ్స్ లో కూడా సీసీ కెమెరాలు ఉంటాయని తెలిపారు. థియరీ ఎగ్జామ్స్ సమయంలో పేపర్ ఓపెన్ చేసే రూమ్ లో, సెంటర్ ఎంట్రన్స్ లో, కారిడార్ లో, గ్రౌండ్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.

# అది స్వర్గధామం కాదు ..నరకం!



చండీఘర్: అమృత్ తెలంగాణ:నిరుద్యోగ యువతకు అమెరికా ఓ స్వర్గధామం. అక్కడికి వెళితే చాలు కోట్లు కూడబెట్టి జీవితంలో హాయిగా స్థిరపడి పోవచ్చునని కలలు కంటారు. చట్టబద్ధంగా అమెరికా వెళ్లి ఉద్యోగాలు చేసుకుంటూ సుఖవంతమైన జీవితం గడుపుతున్న వారు కొందరైతే అక్రమ మార్గాల్లో అక్కడికి చేరుకొని నానా ఇబ్బందులు పడుతూ క్షణక్షణం భయంభయంగా గడుపుతున్న వారు ఎందరో. వీరందరూ ట్రావెల్ ఏజెంట్ల తీపి కబుర్లు నమ్మి నిండా మునిగిపోతున్నారు. ఇళ్లు, పొలాలు అమ్ముకునో వడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు చేసో ఆ డబ్బును ఏజెంట్ల చేతిలో పోసి దారుణంగా మోసపోతున్నారు. చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకొని ఏం ప్రయోజనం? అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ చూపు ఇప్పుడు ఈ అక్రమ వలసదారులపై పడింది. ఇంకేముంది? వారు ఎక్కడున్నా జల్లెడ పట్టి బంధించి స్వదేశానికి పంపుతున్నారు. ఓ వైపు అప్పుల భారం, మరోవైపు అగమ్యగోచరంగా కన్పిస్తున్న భవిష్యత్తు ఆ కుటుంబాలను వీధిన పడేస్తున్నాయి. అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న భారతీయ వలసదారులను ట్రంప్ ప్రభుత్వం బుధవారం బలవంతంగా సైనిక విమానాల్లో స్వదేశానికి పంపిన విషయం తెలిసిందే. తమ పిల్లల్ని అమెరికా పంపడానికి అప్పులు చేశామని, భూములు, ఇళ్లు అమ్ముకున్నామని తల్లిదండ్రులు వాపోతున్నారు. కలలన్నీ కల్లలవడంతో ఇప్పుడు ఆ అప్పులు ఎలా తీర్చాలంటూ కన్నీటి పర్యంతమవుతున్నారు. పిల్లల్ని దొడ్డిదారిన అమెరికా పంపడానికి వారు రూ.40-60 లక్షలు అప్పు చేసి ఏజెంట్ల చేతిలో పోశారు. అదే ఇప్పుడు కొంప ముంచింది. అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న భారతీయుల్ని గుర్తించి స్వదేశానికి పంపాలని ట్రంప్ ప్రభుత్వం నిర్ణయించింది. అక్రమ వలసదారుల్ని జల్లెడ పడుతున్న అమెరికా అధికారులు వారిని గుర్తించిన వెంటనే అమానుషంగా కాళ్లను తాళ్లతో కట్టేసి సైనిక వాహనాల్లో భారత్‌కు పంపుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో తమను ఇక ప్రభుత్వమే ఆదుకోవాలని బాధిత తల్లిదండ్రులు వేడుకుంటున్నారు. ఎవరిని కదిలించినా కన్నీటి కథలు, వ్యథలే వినిపిస్తున్నాయి. గురుప్రీత్ సింగ్ అనే యువకుడు ఆరు నెలల క్రితమే అమెరికా వెళ్లాడు. అతనిని వెనక్కి పంపుతున్నారని కుటుంబానికి బుధవారమే తెలిసింది. 'ఇప్పుడు మాకు ఇల్లు లేదు. బంధువులు, స్నేహితుల నుండి రూ.45 లక్షలు అప్పు తీసుకొని అతనికి పంపాము. ఇప్పుడు ప్రభుత్వం ఆదుకుంటేనే బతకగలం. లేకుంటే అంతే' అని కుటుంబ సభ్యుడొకరు తెలిపారు. అమెరికా వెళ్లిన ఆకాశ్‌దీప్ సింగ్ అనే యువకుడి ఆచూకీ తెలియడం లేదు. తన కుమారుడిని పంపడానికి రూ.60 లక్షలు ఖర్చు చేశామని అతని తండ్రి తెలిపారు. డబ్బు పోయినా ఫర్వాలేదు%'%వాడు తిరిగి వస్తే అదే పదివేలు అంటూ కన్నీటి పర్యంతమయ్యారు. జస్వీందర్ సింగ్ అనే యువకుడు రూ.50 లక్షలు అప్పు చేసి జనవరిలో అమెరికా వెళ్లాడు. అక్కడ బాగా సంపాదించి తమ కష్టాలు తీరుస్తాడని తల్లిదండ్రులు ఆశించారు. కానీ ఇలా జరుగుతుందని అనుకోలేదని వాపోయారు. తన భర్త హర్వీందర్ సింగ్ 10 నెలల క్రితం అమెరికా వెళ్లాడని అతని భార్య చెప్పారు. 'నా భర్త ఎప్పుడు తిరిగి వస్తాడు? చట్టబద్ధంగానే తన భర్తను పంపానని ఏజెంట్ చెబుతున్నాడు.

# 18 వైద్య కళాశాలలకు షోకాజ్ నోటీసులు

న్యూఢిల్లీ:అమృత్ తెలంగాణ: ర్యాగింగ్ నిరోధక చర్యలు పాటించని వైద్య కళాశాలలపై యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) సీరియస్ అయ్యింది. ఈ మేరకు దేశ వ్యాప్తంగా 18 వైద్య కళాశాలలకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఈ జాబితాలో ఏపీ, బీహార్ నుంచి మూడు చొప్పున కాలేజీలు ఉండగా.. ఢిల్లీ, తమిళనాడు, అసోం, పుదుచ్చేరి నుంచి రెండేసి, మధ్యప్రదేశ్, తెలంగాణ, పశ్చిమ బెంగాల్, ఉత్తర ప్రదేశ్ నుంచి ఒక్కో కాలేజీ చొప్పున ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే.. ఈ జాబితాలో ఏపీ నుంచి ఆంధ్రా మెడికల్ కాలేజ్ (విశాఖ) గుంటూరు మెడికల్ కాలేజ్, కర్నూలు మెడికల్ కాలేజ్ ఉండగా.. తెలంగాణ నుంచి ఉస్మానియా మెడికల్ కాలేజ్ ఉండటం గమనార్హం. కాలేజీల్లో ర్యాంగింగ్ భూతాన్ని కట్టడి చేసేందుకు యాంటీ ర్యాగింగ్ రెగ్యులేషన్స్- 2009 నిర్దేశించిన తప్పనిసరి అంశాలను ఈ కళాశాలలు పాటించలేదని యూజీసీ కార్యదర్శి మనీశ్ జోషి తెలిపారు. మరీ ముఖ్యంగా ఈ నిబంధనల ప్రకారం విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుంచి యాంటీ ర్యాగింగ్ డిక్లరేషన్‌ను పొందడంలో విఫలమైనట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ నోటీసు అందిన తేదీ నుంచి ఏడు రోజుల్లోగా సరైన కారణాలను, లోపాల్ని సరిదిద్దేందుకు తీసుకొనే చర్యల్ని వివరిస్తూ లిఖితపూర్వక వివరణ పంపాలని ఆదేశించినట్టు తెలిపారు. నిర్దేశిత గడువులోగా సంతృప్తికరమైన వివరణ ఇవ్వకపోతే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

# సోనారిలో కమ్యూనిటీ కాంటాక్ట్ చేపట్టిన పోలీసులు....

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి ఏఎస్పి అవినాష్ కుమార్,



గ్రామస్తులకు కమ్యూనిటీ కాంటాక్ట్ లో భాగంగా అవగాహన కల్పిస్తున్న ఏఎస్పీ అవినాష్ కుమార్,



వెహికిల్స్ ను చెక్ చేస్తున్న దృశ్యం

నిర్మల్ జిల్లా కుబీర్ ఫిబ్రవరి 6 అమృత్ తెలంగాణ, కుబేర్ మండలంలోని సోనారి గ్రామంలో గురువారం నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల, ఆదేశాల మెరుకు కుబీర్, మండలం లోని సోనరి గ్రామం లో ఏఎస్పి అవినాష్ కుమార్, ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగింది 50 బైక్,లు 1 ఆటో ని చెక్ చేయడం జరిగింది, ప్రజలకు సైబర్ క్రైమ్ గురించి అవగాహన కల్పించి ఏదైనా సైబర్ క్రైమ్ కు గురైన వారు వెంటనే1930 ఫోన్ చేసి సమాచారం అందించాలని కల్తీ మధ్యం గంజాయి ఎవరైనా అమ్ముతున్న వాటిని సేవిస్తున్న వెంటనే 100 డయల్ ఫోన్ చేసి సమాచారం అందించాలని అదేవిధంగా ప్రతి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానమని ఏఎస్పి గ్రామస్తులకు అవగాహనా కల్పించడం జరిగింది. ఈ తనిఖీల్లో బైంసా రూరల్ సీఐ నైలు, కుబీర్ ఎస్సై రవీందర్, కుంటాల ఎస్సై భాస్కరచారి, బైంసా రూరల్ ఎస్సై మాలిక్, బైంసా రురల్ సర్కిల్ పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది

# చించోలి బి ఉన్నత పాఠశాలలో మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు:

## మత్తుకు యువత జీవితం-చిత్తు కావద్దు




సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆర్గనైజేషన్ ప్రతినిధులకు ధన్యవాదములు తెలుపుతున్న పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత



విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న తెలంగాణ ఉత్తర రాష్ట్ర చైర్మన్ డాక్టర్ సాప పండరి



విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న నేషనల్ జనరల్ సెక్రెటరీ మామిడాల మనోహర్

నిర్మల్ జిల్లా సారంగాపూర్ ఫిబ్రవరి 6 అమృత్ తెలంగాణ సారంగాపూర్ మండలంలోని చించోలి బి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ జనరల్ సెక్రెటరీ మామిడాల మనోహర్, సౌత్ ఇండియా చైర్మన్ డాక్టర్ గంప హనుమా గౌడ్, తెలంగాణ ఉత్తర రాష్ట్ర చైర్మన్ డాక్టర్ సాప పండరి జిల్లాస్థాయి, మండల స్థాయి ప్రతినిధులు విద్యార్థులకు మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా నేషనల్ జనరల్ సెక్రెటరీ మామిడాల మనోహర్ మాట్లాడుతూ యువత గంజాయి,సిగరెట్,గుట్కా,కోకాయిన్ వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి అనారోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని,చివరకు ప్రాణాలు కూడా పోయే ప్రమాదం ఉందని తెలియజేశారు.తల్లిదండ్రుల ఆశలను వమ్ము చేయకుండా,వ్యసనాలకు లోనుకాకుండా కష్టపడి చదవాలని విద్యార్థులకు సూచించారు. సౌత్ ఇండియా చైర్మన్ డాక్టర్ గంప హనుమా గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు సోషల్ మీడియాకు, పాప్కార్న్, చిప్స్ ప్యాకెట్స్, చాక్లెట్స్ కు దూరంగా ఉండాలని, వీటి వల్ల మనం అనారోగ్యాలకు గురై అవకాశం ఉందని తెలియజేశారు. ఉత్తర తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ సాప పండరి మాట్లాడుతూ విద్యార్థులు కష్టంతో కాకుండా,ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని,మత్తు పానీయాల వల్ల భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా వైస్ చైర్మన్ లక్ష్మణరావు పటేల్, ముథోల్ తాలూకా వైస్ చైర్మన్ వాల్కోడ్ పెంటాజీ నిర్మల్ జిల్లాలోని పలు మండలాల ప్రతినిధులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత, ఉపాధ్యాయ బృందము, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సోనాల మండల అధికారులు, రాజకీయ నాయకులు ప్రజా ప్రతినిధులు , సమస్తవ్యాపారవేత్తలు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు ఉద్యమకారులు రిటైర్డ్ ఉద్యోగులు, యువకులు,సమస్త అక్క చెల్లెళ్లకు అన్న తమ్ముళ్లకు ఆదివాసి గిరిజన సోదర సోదరీమణులకు, సోనాల మండలము మీ అందరి కృషి పట్టుదల సహకారంతో ఈరోజు మండలం సాకారం చేసుకున్నందుకు మీ అందరికీ శిరస్సు వంచి హృదయపూర్వక ధన్యవాదములు





మీడియాతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

అమృత్ తెలంగాణ సోనాల మండల్ న్యూస్: ఎన్నో సంవత్సరాల చిరకాల కోరిక మనందరి కల ఈరోజు సాకారం అయినందుకు సోనాల మండల ప్రజలందరికీ సువర్ణ అక్షరాలతో చరిత్రలో లిఖించబడిన దినం. ఇట్టి కలను సాకారం చేసుకోవడానికి గతంలో మనమందరము కలిసికట్టుగా నిర్విరామంగా రాత్రనకా పగలనకా వర్షాన్ని కూడా లెక్కచేయకుండా ఉద్యమం చేసి ఎన్ని అడ్డంకులు,అవరోధాలు ఎదురైనా కుట్రవాదులు ఎన్ని పన్నాగాలు పన్నినా లెక్కచేయకుండా, వెనకడుగు వేయకుండా నాకు ధైర్యాన్నిచ్చి రాజకీయాలకతీతంగా నా వెన్నంటే ఉండి నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు?? తెలియజేసుకుంటున్నాను. ఇలాగే మునుముందు కూడా మీ అందరి సహకారం ఇలాగే ఉంటుందని కోరుకుంటూ.,. సోనాల మండలాన్ని అన్ని రంగాలలో విద్యా వైద్యం ఉద్యోగం వ్యాపారం లో సోనాల మండలాన్ని ముందుకు తీసుకెళ్తూ అభివృద్ధికి మారుపేరు సోనాల మండలం గా మనమందరము కలిసికట్టుగా తీర్చిదిద్దుదామని మీ అందరికీ మరొక్కసారి కృతజ్ఞతలు తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. శ్రీ తుల శ్రీనివాస్ మాజీ ఎంపీపీ

# కాటమయ్య కిట్లు తొ కల్లు గీసే గౌడన్నలకు రక్షణ

జన్నారం :అమృత్ తెలంగాణ: కల్లు గీసేందుకు తాటి చెట్లు ఎక్కే గౌడన్నలకు కాటమయ్య కిట్లు ఎంతో రక్షణ గా ఉంటాయని కాటమయ్య రక్ష సెప్టి కిట్ రాష్ట్ర కో అర్డినేటర్ బెల్లం కొండ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండలంలోని బాదం పెల్లి గ్రామ లో ఇందన్ పెల్లి, కిష్టాపూర్, జన్నారం, పొనకల్ గ్రామాలకు చెందిన గీతా కార్మికులకు లక్సట్టిపేట్ ఎక్సజ్ సీ ఐ సమ్మయ్య ఆధ్వర్యంలో కాట మయ్య రక్ష సెప్టి కిట్లతో ప్రత్యేక ట్రైనర్ల తో శిక్షణ ఇప్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో అక్కడి గీతా కార్మికులు తాటి చెట్లు ఎక్కేందుకు ఊపయోగిస్తున్న రక్షణ కిట్ల ను పరిశీలించిన తర్వాత కిట్ల పై నిపుణులను సంప్రదించి ప్రభుత్వం వీటిని తయారు చేసిందని అన్నారు. తాటి చెట్టు ఎక్కేటప్పుడు గాని దిగేటప్పుడే గాని ప్రమాదం జరగకుండా ఉంటుందని అన్నారు.గీతా కార్మికులందరికి శిక్షణ అనంతరం రక్షణ కిట్ల ను అందజేస్తామని తెలిపారు. ఈ కార్య క్రమములో ఎక్సజ్ ఎస్ ఐ మౌనిక, బాదంపెల్లి గౌడ సంఘం అధ్యక్షులు నాయిని సత్యాగౌడ్, మండల గౌడ సంఘ0 అధ్యక్షులు మూల భాస్కర్ గౌడ్, ప్రధాన కార్య దర్శి పోడేటి రవి గౌడ్, గౌడ సంఘం జిల్లా నాయకులు బాలసాని శ్రీనివాస్ గౌడ్, పోడేటి శ్రీనివాస్ గౌడ్, ఒల్లలా నర్సాగౌడ్, మండల గౌడ సంఘం మాజీ అధ్యక్షులు పరకాల తిరుపతి గౌడ్, వివిద గ్రామాల నుండి వచ్చిన గౌడ కులస్తులు పాల్గొన్నారు

# విద్య లేనిదే భవిష్యత్తు లేదు.... విద్యకు ప్రాధాన్యత ఏది ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలు శూన్యమేనా






అమృత్ తెలంగాణ సంపదకీయం దేశ భవిష్యత్తు తరగతి గదిలో రూపుదిద్దుకుంటుంది' అని పెద్దలంటారు. కానీ పాలకులకు దీని అభివృద్ధి పట్టదు. నాణ్యమైన విద్యను అందిస్తామని హామీనిచ్చిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆ మాటను ఎప్పుడో మర్చిపోయింది. బడ్జెట్‌లో విద్యకు చేస్తున్న కేటాయింపులు ప్రపంచ దేశాలతో పోల్చితే చాలా తక్కువ. సోషలిస్టు క్యూబాతోనే కాదు అనేక పశ్చిమ, యూరోపియన్ దేశాలు, ఇతర అభివృద్ధి చెందుతున్న బ్రెజిల్, దక్షిణాఫ్రికా, కెన్యా లాంటి దేశాల కంటే చాలా తక్కువ కేటాయింపులు జరుగుతున్నాయి. విద్యారంగం మీద ప్రాధాన్యం మేరకు ఖర్చు చేస్తున్న దేశాలు అభివృద్ధి సాధిస్తున్నాయి. ఈ విషయంలో ఎంతోమంది అనేక రకాల సూచనలు చేసినా, ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటైన కమిటీలూ నివేదికల రూపంలో అందించినా అవి బుట్టదాఖలే. యూపీఏ హయాంలో విద్యారంగం నాశనమైందని, తాము వస్తే నాణ్యమైన విద్యనందించే విధంగా బడ్జెట్లో అత్యధిక నిధులు కేటాయిస్తామని బీజేపీ చెప్పింది. కానీ 2013- 14 నుంచి 2024-25 వరకు విద్యకు కేటాయిం చిన నిధులు నామమాత్రమే. తాజాగా ప్రవేశ పెట్టిన బడ్జెట్లోనూ అదే పరిస్థితి. ”ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్స్” పేరుతో వేద విద్యకు ప్రత్యేకంగా నిధులు కేటాయించడమంటే విద్యలోకి మతాన్ని జొప్పించడమే. బీజేపీ అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాది 2013-14 బడ్జెట్‌లో 3.16 శాతం నిధులను విద్యకు కేటాయించగా, 2024-25లో అది 1.53 శాతానికి తగ్గిపోయింది. ఉన్నతవిద్యకు కేటాయింపులు 2013-14లో 1.6 శాతం ఉండగా 2024-25లో ఒక శాతానికి పడిపోయాయి. 2025-26 బడ్జెట్‌లో 2.53 శాతం నిధులను మాత్రమే విద్యకు కేటాయించారు. అందులో పాఠశాల విద్యకు 1.5 శాతం, ఉన్నత విద్యకు 0.98 శాతం నిధులు దక్కాయి. ఈ మాత్రం నిధులతో దేశంలోని లక్షా 50వేల ఉన్నత పాఠశాలల్లోని పదివేల బడుల్లో అటల్ టింకరింగ్ ప్రయోగశాలలను అభివృద్ధి చేస్తామని, వచ్చే నాలుగేండ్లలో నలభైవేల పాఠశాలలకు విస్తరిస్తామని ప్రతిపాదించారు. పాఠశాలలకు ఇంటర్నెట్ సౌకర్యం కల్పిస్తామని, రూ.500 కోట్లతో ఏఐ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని ఆర్థికమంత్రి సెలవిచ్చారు. గతం కంటే ఎక్కువ కేటాయింపులు చేశామని చెప్పుకున్నా ఆ తర్వాత సవరించిన అంచనాల్లో తగ్గడం గ్యారంటీ. గతేడాది సీఎం పోషణ కింద ( మధ్యాహ్న భోజనం పథకం కోసం) రూ.12 వేల కోట్లు కేటాయింపులు జరిగినా సవరించిన అంచనాల్లో పది వేల కోట్లు వరకు పరిమితమైంది. ప్రయోగశాలల అభివృద్ధిలోనూ మార్పులేదు. ఉన్నత విద్యను మెరుగుపరిచేందుకు భారీగా నిధులు అవసరం. అయితే, ఆ మేరకు నిధుల కేటాయింపు జరగడం లేదు. కానీ ప్రస్తుత బడ్జెట్‌లో ఈ అంశం పట్టించుకోలేదు. ప్రభుత్వ విశ్వవిద్యా లయాలు, ఐఐటీలు, నిట్‌లు, ఇతర కేంద్ర-రాష్ట్ర విశ్వవిద్యాలయాలు నాణ్యమైన విద్యనందించడంలో కష్టాలను ఎదుర్కొంటున్నాయి. ప్రపంచవ్యాప్తంగా అత్యుత్తమ 200 విశ్వవిద్యాలయాల్లో భారతీయ యూనివర్సిటీలు మూడు మాత్రమే ఉన్నాయి. దీనకంతటికీ సరైన నిధుల కేటాయింపులేకపోవడమే. నిధుల కేటాయింపు లేకుండా భారతీయ సంస్థలు అంతర్జాతీయంగా పోటీపడలేని పరిస్థితి. నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలకు కూడా బడ్జెట్ ప్రాధాన్యం ఇవ్వలేదు. పరిశోధనారంగాన్ని ఈ పదేండ్లలో నిర్లక్ష్యం చేశారు. దేశ అభివృద్ధికి ఉపయోగపడే ఒక్క పరిశోధన కూడా జరగలేదు. ఉపాధిని పెంపొందించడానికి బలమైన వృత్తి శిక్షణ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల కోసం సిఫారసులు చేసినప్పటికీ ఆ దృష్టి లేకుండా పోయింది. ఇటీవలి కాలంలో ప్రభుత్వ విద్యాసంస్థల ప్రాముఖ్యత తగ్గించి, ప్రయివేట్ రంగాన్ని ప్రోత్సహించే విధంగా నిర్ణయాలు తీసుకున్నారు. విద్యాసంస్థలు ఆర్థికంగా స్వయం పోషితమవ్వాలనే పేరుతో వాటి ఫీజులను పెంచడం, కార్పొరేట్ విద్యాసంస్థలకు ప్రాధాన్యతనివ్వడం, ప్రభుత్వ సహాయాన్ని తగ్గించడం, ఉపాధ్యాయ నియామకాలను తగ్గించడం వంటివి ప్రభుత్వ విధానాల్లో స్పష్టంగా కనిపిస్తున్నాయి. నూతన జాతీయ విద్యావిధానంలో పేదలకు ఉన్నత విద్య నిరాకరించబడుతోంది. ఈ ప్రయివేటీకరణ ధోరణితో సామాన్యులకు ఉన్నత విద్య మరింత ఖరీదైనదిగా మారుతోంది. విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో ఉండగా, ప్రభుత్వం బడ్జెట్లో అతి తక్కువ నిధులు కేటాయిస్తూ మౌలిక సౌకర్యాల విషయంలో శ్రద్ధ వహించడం లేదు. ఇది ప్రయివేటు విద్యాలయాల వైపు విద్యార్థులను ప్రోత్సహించ దంలో భాగమే. వాస్తవానికి కొఠారి కమిషన్ ఆరుశాతం స్థూల జాతీయ ఆదాయాన్ని విద్యారంగానికి కేటాయించాలని సూచించింది. ఆ రకంగా విద్యా బడ్జెట్‌ను పెంచి, సామాన్యులకు నాణ్యమైన విద్యనందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. విద్యావ్యవస్థ అభివృద్ధి చెందాలంటే, ప్రజలు, విద్యార్థులు, విద్యావేత్తలు అందరూ కలిసి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలి.

అమృత్ తెలంగాణ బ్యూరో సీనియర్ రిపోర్టర్ కేవల్ రాములు,

# బిసి జనాభాను తప్పుడు లెక్కలతో తక్కువగా చూపిస్తూ

## అన్యాయం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఐక్యతతో నిలదీద్దాం.....

## బీసీ హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి జిల్లా కన్వీనర్ సుంకట పోశెట్టి. డిమాండ్



ఆర్డీవోకు మెమొరడం అందజేస్తున్న బీసీ నాయకులు

నిర్మల్ జిల్లా బైంసా ఫిబ్రవరి 6 అమృత్ తెలంగాణ బైంసా పట్టణం లోని ఆర్.డి.ఓ. కార్యాలయం లో బీసీ ల కులగణన లొ జరిగినా అన్యాయానికి వ్యతిరేకంగా బీసీ ప్రజా సంఘాల ఆధ్వర్యం లో వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగినది. ఇందులో భాగంగా బీసీ కులగనన అనేది రాష్ట్ర వ్యాపితంగా పారదర్శకంగా, జరగలేదు. ఇందులో బీసీల జనాభాను తక్కువగా చూపి ఓ.సి. లాజనాబాను ఎక్కువ చూపడం అంటె ఇది బీసీలకు అన్యాయం. అదే విధంగ ఓసి లోని అగ్రాకుల పేదల కోసం 10. శాతం రిజర్వేషన్ల ను రద్దు చేసి అన్ని వర్గాల వారిని న్యాయం చేయాలని బీసీ హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ సుంకెటపో శెట్టి, ఆద్వర్యంలో ఆర్డీవో కు వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఇకనైనా ఈ ప్రభుత్వం, బీసీ లకు న్యాయం జరగాలంటే మళ్లీ కూలగణన జేప్రారంభించాలి. ఈ కార్య క్రమం లో బీసీ నాయకులు, ఎన పోతుల మల్లేష్, మున్నూరు కాపు సంగం పట్టణ అద్యక్షులు, తాల్లోడ్ శ్రీనివాస్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు, జయ శంకర్, శ్రీనివాస్, కసర శ్రీనివాస్, అసాం వార్ ప్రకాశ్, పద్మ శాలి సంఘం నాయకులు, లింగోజీ, అరెకటిక సంఘం, ముదిరాజ్ సంగం గాలి రాజు,, రాహుల పో శెట్టి, తదితరుల పాల్గొన్నారు.

# కవ్వాల్ టైగర్ జోన్ లో నివసిస్తున్న ఆదివాసీల సమస్యలను పరిష్కరిస్తాం:ఆత్రం సుగుణక్క



అమృత్ తెలంగాణ ఉట్నూర్ న్యూస్ ఉట్నూర్: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కవ్వాల్ టైగర్ జోన్ అటవీ ప్రాంతంలో నివసిస్తున్న ఆదివాసీ గిరిజన గుడాల్లో రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఏర్పాటు చేసే అన్ని మౌలిక వసతులను ఏర్పాటు చేయటం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క తెలిపారు.ఉట్నూర్ మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఓరుగల్లు వన్యప్రాణుల సంఘం అధ్యక్షుడు నాగేశ్వరరావు ఆధ్వర్యంలోని సభ్యుల బృందం సుగుణక్కను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కవ్వాల్ టైగర్ రిజర్వ్ ప్రాంతంలో నివసిస్తున్న ఆదివాసీల స్థితిగతులపై ఇరువురు సుదీర్ఘంగా చర్చించారు.టైగర్ జోన్ ప్రాంతంలో నివసిస్తున్న ఆదివాసి గిరిజనులకు ఉపాధి కల్పించి ఆదుకోవడానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా ఉన్నారని సుగుణక్క పేర్కొన్నారు. వారి అభ్యున్నతి కోసం తీసుకోవాల్సిన చర్యలపై ఇప్పటికే ఇన్చార్జి మంత్రి సీతక్క ప్రత్యేక దృష్టి పెట్టారని,వారి బాధలు తీర్చటానికి తాను కూడా కృషి చేస్తానని సుగుణక్క తెలిపారు.

# కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం

దౌల్తాబాద్ :అమృత్ తెలంగాణ: కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు వారి కుటుంబాలకు కష్టసుఖాలలో అండగా ఉంటామని దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం దౌల్తాబాద్ మండలం మహ్మద్ షాపూర్ గ్రామంలో ఇటీవల మరణించిన బాధిత కుటుంబాలను పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత మాజీమంత్రి ఎమ్మెల్యే ముత్యం రెడ్డి అడుగుజాడల్లో నడిచిన వ్యక్తి మాజీ ఎంపీటీసీ, సర్పంచిగా పోటీ చేసిన వ్యక్తి బూదయ్య అని కొనియాడారు. ఆయన సతీమణి మరణం వారి కుటుంబానికి తీరని లోటని గుర్తు చేశారు. కేశవగారి నారాయణ మృతి వారి కుటుంబ సభ్యులకు తీరని లోటన్నారు.ఇరువురి కుటుంబాలకు భరోసా ఇచ్చారు.

# కులగణన కాంగ్రెస్ పార్టీ మార్క్ విజయం:ఆత్రం సుగుణక్క



అమృత్ తెలంగాణ ఉట్నూర్ న్యూస్ ఉట్నూర్: శాసనసభలో కులగణన నివేదిక ఆమోదం పొందడం కాంగ్రెస్ పార్టీ మార్క్ విజయమని ఆపార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క పేర్కొన్నారు.సీఎం రేవంత్, మంత్రుల బృందానికి పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల తరుపున శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఉట్నూర్ మండల కేంద్రంలో సుగుణక్క ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు.సీఎం రేవంత్ రెడ్డి చిత్రానికి పాలాభిషేకం చేశారు. అనంతరం సుగుణక్క మాట్లాడుతూ. .కులగణనపై బీజేపీ,బారాస నేతలు విమర్శలు చేయడం మాని పదేళ్లలో వారేం చేశారో సమాధానం చెప్పాలన్నారు. రాహల్ గాంధీ సూచన మేరకు సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణలో కుల గణన చేపట్టిందని అట్టడుగు వర్గాల కులాలకు అనుకూలంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.కేంద్రంలో పదేళ్లు పాలించిన బీజేపీ ప్రభుత్వం బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు చేపట్టలేదో సమాధానం చెప్పాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సునిల్ జాదవ్, తిత్రే గివింద్, పెద్దపల్లి లక్ష్మయ్య, రాజక్క తదితరులు పాల్గొన్నారు.


# బిజెపి బి ఆర్ ఎస్ పార్టీ నుంచి ఆడే గజేందర్ ఆధ్వర్యంలో సీతక్క, వేణుగోపాల చారి, సత్తు మల్లేష్, చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు





అమృత్ తెలంగాణ : నేడు లిబిజెపి బి ఆర్ ఎస్ పార్టీ నుంచి ఆడే గజేందర్ ఆధ్వర్యంలో సీతక్క, వేణుగోపాల చారి, సత్తు మల్లేష్, చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు నేడు బోథ్ నియోజకవర్గంలోని నేరడిగొండ మండలం యందు గల బిజెపి, బి ఆర్ ఎస్ ముఖ్య నాయకులు గాంధీ భవనం యందు బోథ్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆడే గజేందర్ ఆధ్వర్యంలో మంత్రి వర్యులు సీతక్క చేతులమీద ex amc చేర్మెన్ నారాయణ సింగ్, మాజీ సర్పంచ్ రాథోడ్ కమల్ సింగ్, బీజేపీ సీనియర్ నాయకులు సాంబ్లె కైలాష్, బీజేపీ యువనాయకుడు కేవల్ సింగ్, మైనారిటీ నాయకులు మునీర్ హైమద్, brs యూత్ అధ్యక్షులు ముఫతీయర్, ప్రేమ్ సింగ్, సిడం మల్లేష్ పటేల్, పెందుర్ రెడ్డి పటేల్,కలిమ్, జాహిర్ అన్వార్,brs మైనారిటీ ప్రసిడెంట్ అప్సర్ పాషా, గౌస్,ఆత్రం నాగేష్, సిడం గంగ ప్రసాద్, చందల్ సింగ్ వీరితో పాటు మరో,200 మంది పార్టీలో చేరడం జరిగింది ఈ సందర్భంగా గౌరవ మంత్రివర్యులు సీతక్క గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న వివిధ పథకాలు ప్రజల అభివృద్ధికి ఎదుగుదలకు తోడ్పడుతున్నాయని నేడు కులగనన అనేది వివిధ వర్గాల అభివృద్ధిని కి ఎంతో దొహదం చేస్తున్నాయని రుణమాఫీ, నూతన రేషన్ కార్డు లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లాంటి పథకాలు చూసి నేడు నేరడిగొండ మండల నాయకులు పార్టీలో చేరడం సంతోషమని తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ కేంద్రమంత్రివర్యులు వేణుగోపాల చారి, పార్లమెంట్ ఇంచార్జ్ సత్తు మల్లేష్,amc చేర్మెన్ బొడ్డు గంగారెడ్డి,st సెల్ రాష్ట్ర వైస్ చేర్మెన్ జలై జాకు amc వైస్ చేర్మెన్ ఆడే వసంత్, మాజీ ఎంపీటీసీ లు, జహీద్, కుర్మే మహేందర్, జనార్దన్, ex సర్పంచ్ పద్మ నగేష్,మాజీ ఉప సర్పంచ్లు గంగ ప్రసాద్, అజీమ్, రాథోడ్ సుభాష్, మధుకర్, pacs డైరెక్టర్ ఉమేష్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేష్ ముఖ్య నాయకులు గాజుల పోతన్న, సద్దాం, విజయ్ భాస్కర్, కసిరె పోతన్న, లింగన్న తదితరులు పాల్గొన్నారు నియోజకవర్గంలోని నేరడిగొండ మండలం యందు గల బిజెపి, బి ఆర్ ఎస్ ముఖ్య నాయకులు గాంధీ భవనం యందులి బోథ్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆడే గజేందర్ ఆధ్వర్యంలో మంత్రి వర్యులు సీతక్క చేతులమీద ex amc చేర్మెన్ నారాయణ సింగ్, మాజీ సర్పంచ్ రాథోడ్ కమల్ సింగ్, బీజేపీ సీనియర్ నాయకులు సాంబ్లె కైలాష్, బీజేపీ యువనాయకుడు కేవల్ సింగ్, మైనారిటీ నాయకులు మునీర్ హైమద్,brs యూత్ అధ్యక్షులు ముఫతీయర్, ప్రేమ్ సింగ్, సిడం మల్లేష్ పటేల్, పెందుర్ రెడ్డి పటేల్,కలిమ్, జాహిర్ అన్వార్,brs మైనారిటీ ప్రసిడెంట్ అప్సర్ పాషా, గౌస్,ఆత్రం నాగేష్, సిడం గంగ ప్రసాద్, చందల్ సింగ్ వీరితో పాటు మరో,200 మంది పార్టీలో చేరడం జరిగింది ఈ సందర్భంగా గౌరవ మంత్రివర్యులు సీతక్క గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న వివిధ పథకాలు ప్రజల అభివృద్ధికి ఎదుగుదలకు తోడ్పడుతున్నాయని నేడు కులగనన అనేది వివిధ వర్గాల అభివృద్ధిని కి ఎంతో దొహదం చేస్తున్నాయని రుణమాఫీ, నూతన రేషన్ కార్డు లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లాంటి పథకాలు చూసి నేడు నేరడిగొండ మండల నాయకులు పార్టీలో చేరడం సంతోషమని తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ కేంద్రమంత్రివర్యులు వేణుగోపాల చారి, పార్లమెంట్ ఇంచార్జ్ సత్తు మల్లేష్,amc చేర్మెన్ బొడ్డు గంగారెడ్డి,%ర్% సెల్ రాష్ట్ర వైస్ చేర్మెన్ జలై జాకు amc వైస్ చేర్మెన్ ఆడే వసంత్, మాజీ ఎంపీటీసీ లు, జహీద్, కుర్మే మహేందర్, జనార్దన్, ex సర్పంచ్ పద్మ నగేష్,మాజీ ఉప సర్పంచ్లు గంగ ప్రసాద్, అజీమ్, రాథోడ్ సుభాష్, మధుకర్, pacs డైరెక్టర్ ఉమేష్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేష్ ముఖ్య నాయకులు గాజుల పోతన్న, సద్దాం, విజయ్ భాస్కర్, కసిరె పోతన్న, లింగన్న తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా బలరాం జాదవ్ జన్మదిన వేడుకలు



అమృత్ తెలంగాణ న్యూస్ నేరడిగొండ మండలం ధార్మిక్ నగర్ గ్రామంలో రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ గారి జన్మదిన వేడుకలను వారి అభిమానులు ప్రతి సంవత్సరం లాగానే ఈరోజు కూడా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి 58 మంది రక్త దానం చేయడం జరిగింది.జన్మదిన వేడుకలకు ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు పతంగే బ్రహ్మానందం గారు హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది.జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ రక్తదానం అన్ని దానాలలో కంటే గొప్పదని, బలరాం సార్ అభిమానులు గత ఐదు సంవత్సరాల నుండి ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని వారి జన్మదిన సందర్భంగా నిర్వహించడం చాలా గొప్ప విషయమని కొనియాడారు, అదేవిధంగా బలరాం జాదవ్ గారు మాట్లాడుతూ నా పైన ఇంత భారీ ఎత్తున అభిమానాన్ని చాటుతూవారు ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరము కూడా రక్తదానాన్ని ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతాలలో రక్తహీనతతో బాధపడే నిరుపేద కుటుంబాలను మరియు అత్యవసర పరిస్థితిలోఅవసరమైన వారికి ఉపయోగపడే విధంగారక్తదానాన్ని ఇవ్వడంనాకు చాలాగర్వంగా అనిపి స్తుందని ఇలానే సమాజంలో ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి రక్తదానంతో ప్రతి ఒక్కరికి అవసరమున్నప్పుడు ముందుకు రావాలని

# ప్రభుత్వ వసతిగృహాల్లో చదివే విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.





విద్యార్థులతో భోజనం చేస్తున్న జిల్లా పాలనాధికారి అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ :గురువారం రాత్రి సారంగాపూర్ మండలంలోని జామ్ పిఎం శ్రీ బాలికల సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ వసతిగృహ విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు రాత్రి వేళల్లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున నిర్దిష్ట ప్రణాళికను సిద్ధం చేసుకుని, ప్రణాళిక ప్రకారం చదవాలని సూచించారు. జీవితంలో ఉన్నతంగా ఎదగాలంటే ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పరుచుకోవాలన్నారు. వివిధ సబ్జెక్టుల్లో విద్యార్థులను ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు. అనంతరం విద్యార్థులు, అధికారులతో కలిసి కలెక్టర్ సహపంక్తి భోజనం చేశారు. పిల్లలతో ముచ్చటిస్తూ వారి బాగోగులను వాకబు చేశారు. విద్యార్థులకు ఎటువంటి సమస్యలు వచ్చినా వెంటనే ఉపాధ్యాయుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ, పరిసరాల పరిశుభ్రతకై ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. రోజూ వారి జీవన విధానంలో సరైన సమయ పాలనను పాటించాలన్నారు. జీవితంలో విద్యతోపాటు క్రీడలకు కూడా ప్రాధాన్యతను ఇవ్వాలని సూచించారు. వంట గదిని పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం పోషకాలతో కూడిన భోజనాన్ని అందించాలని సిబ్బందికి సూచించారు. నాణ్యమైన వస్తువులు, కూరగాయలను మాత్రమే వినియోగించాలన్నారు. వంటగది, స్టోర్ రూమ్, మరుగుదొడ్లు, రీడింగ్ రూమ్ లు, విద్యార్థుల వసతి గదులను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేసారు. ఈ పరిశీలనలో డీఈఓ పి.రామారావు, తహసీల్దార్ శ్రీదేవి, ఎంఈవో మధుసూదన్, ఎంపీఓ అజీజ్ ఖాన్ , ప్రధానోపాధ్యాయులు సంగీత, ఉపాధ్యాయులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సోన్ మండలం కడ్తాల్ గ్రామ సమీపంలోని జాతీయ రహదారి 'వై' జంక్షన్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా సోన్ మండలం కడ్తాల్ గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నందున జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సంబంధిత అధికారులు, కడ్తాల్ గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కడ్తాల్ జాతీయ రహదారి 'వై' జంక్షన్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రహదారిపై తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో, వారి సమస్యను పరిష్కరించేందుకై సంబంధిత అధికారులందరితో ఇప్పటికే సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఆర్డీఓ అధ్యక్షతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కమిటీ ఇప్పటికే సమస్యాత్మక ప్రదేశానికి వెళ్లి వాహనాల రాకపోకలకు ఎదురవుతున్న ఇబ్బందులను పరిశిలించిందన్నారు. రహదారి సమస్యను శాశ్వతంగా పరిష్కరించడంతోపాటు, శాశ్వత పరిష్కారం పూర్తయ్యేలోపు తాత్కాలికంగా ప్రమాదాలను నివారించేందుకు వెంటనే తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రహదారి సమస్య పరిష్కారంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ రూపంలో జాతీయ రహదారి ఇంజనీరింగ్ అధికారులతో వివరాలను తెలుసుకున్నారు. సమస్య శాశ్వత పరిష్కారానికి పూర్తి వివరాలతో ప్రాజెక్టు రిపోర్టును సిద్ధం చేయాలన్నారు. కడ్తాల్ గ్రామం నుంచి నిర్మల్ వైపుకు వాహనాలు మళ్లే దారిలో తాత్కాలిక రహదారి విభాగినులను ఏర్పాటు చేసి, భారీ వాహనాలు మళ్ళుతాయో లేదో తెలుసుకునేందుకు పరిశీలనాత్మకంగా అధికారులు, గ్రామస్తుల సమక్షంలో ఆర్టీసీ బస్సులను తిప్పి చూడాలన్నారు. వీలైనంత త్వరగా గ్రామస్తుల సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. గ్రామస్తుల నుంచి సమస్య పరిష్కారానికి సూచనలను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పి జానకి షర్మిళ, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, అదనపు ఎస్పీలు రాజేష్ మీనా, ఉపేంద్రా రెడ్డి లు, ఆర్డిఓ రత్నకళ్యాణి, ఆర్ అండ్ బి ఈఈ అశోక్ కుమార్, జాతీయ రహదారుల అధికారి ప్రసన్న, ఆర్టీవో దుర్గప్రసాద్, సోన్ మండల తహసిల్దార్ మల్లేష్, ఎంపీడీవో సురేష్, కడ్తాల్ గ్రామస్తులు, అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# సోషల్ వెల్ఫేర్ , బిసి వెల్ఫేర్ ఆధ్వర్యంలో బీసీ స్టడీ సర్కిల్ ఆదిలాబాద్ లో ప్రీ మెట్రిక్ వసతి గృహ పదో తరగతి విద్యార్థులకు ప్రేరణ తరగతులకు ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ రాజార్షి షా పాల్గొనీ జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమమును ప్రారంభించారు విద్యార్థులకు ఎలా చదువుకోవాలి, గత పరీక్షలలో వచ్చిన ప్రశ్న పత్రాలను విశ్లేషించుకొని చదువుకోవాలని తెలియజేశారు





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ అనంతరం పదవతరగతి విద్యార్థులకు వార్షికపరీక్షలకు అవసరమైన సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి కే రాజలింగు, షెడ్యూల్ కులాల అభివృద్ధి శ్రీమతి బి. సునీత కుమారి సబ్జెక్ట్ ఎక్స్పర్ట్ అయిన తెలుగు కంటేశ్వర్ , ఇంగ్లీష్ ప్రవీణ్ , సైన్స్ రమాకాంత్ రెడ్ , విట్టల్ ,సోషల్ సుశీల , మాథ్స్ మురళీధర్ , హిందీ టీచర్లు పాల్గొన్నారు అదేవిధంగా సైకాలజీ మోటివేషన్ క్లాస్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ గారు విద్యార్థులకు అన్ని సబ్జెక్టులో ఉండే భయం పోయే విధంగా ఎగ్జామ్లో మంచి మార్కులు వచ్చే విధంగా తెలియజేశారు ఏ బి సి డి వో , ఏ ఎస్ డి ఓ లు వసతి గృహ సంక్షేమ అధికార్లు సిబ్బంది 180 మంది విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు

# డాక్టరేట్ పట్టా అందుకున్న ఆదిలాబాద్: అసిస్టెంట్ ప్రొఫెసర్



ఆదిలాబాద్ టౌన్ :అమృత్ తెలంగాణ: ఆదిలాబాద్ పట్టణంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో, అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న కెప్టెన్ జగ్రామ్ అంతర్వేది డాక్టరేట్ పట్టా అందుకున్నారు. రసాయన శాస్త్రంలో, "స్పెక్ట్రోస్కోపిక్ స్ట్రక్చరల్ ఎలక్ట్రికల్ ట్రాన్స్పోర్ట్ ప్రాపర్టీస్ ఆఫ్ బేరియం ఆక్సైడ్ కంటైనింగ్ జింక్ బోరేట్ గ్లాస్ సిస్టం డోపుడు విత్ ఆల్కలీ ఆక్సైడ్స్" అనే అంశంపై ప్రొఫెసర్ టి. గంగాధర్ మార్గదర్శకత్వంలో చేసిన పరిశోధనకు గాను ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పట్టా అందుకోనున్నారు. ఈ పరిశోధన వల్ల భవిష్యత్తులో పర్యావరణహిత గ్లాస్ పాలిమర్లను రూపొందించే అవకాశం కలుగుతుంది. డాక్టరేట్ పట్టా పొందిన జగ్రామ్ అంతర్వేదిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె. సంగీత అధ్యాపకులు అరుణ్ కుమార్, శ్రావణి, శ్రీధర, జోత్స్న మంజుల, సంతోష్ కుమార్, రమాకాంత్ గౌడ్, చక్రవర్తి, రవి కిరణ్ రాజ్ కుమార్, అష్రఫ్ అలీ, రాజేశ్వర్ తదితరులు ఘనంగా సన్మానించి, అభినందనలు తెలియజేశారు.

# ఫారెస్ట్ ఆంక్షలను తొలగించాలి..

జన్నారం :అమృత్ తెలంగాణ కవ్వాల్ టైగర్ ఫారెస్ట్ పేరు మీద జన్నారం మండలంలో విధిస్తున్నా ఫారెస్ట్ ఆంక్షలను తొలగించాలని "నవతరం స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు నీరటి రామ్ ప్రసాద్ అన్నారు, గురువారం మంచిర్యాల కేంద్రంలోని జిల్లా అటవీ అధికారి (డీఎఫ్ఓ) కార్యాలయం నందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు, తరువాత జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందించి సమస్యను వివరించారు, అనంతరం రామ్ ప్రసాద్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా మంచిర్యాల జిల్లా జన్నారం మండల ప్రజలు కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ పేరు మీద అటవీ అధికారులు విధిస్తున్నా ఆంక్షల వాళ్ల అనేక అవస్థలు ఎదుర్కోవడం జరుగుతుందని, అది గత కొన్ని రోజుల నుండి తీవ్రరూపం దాల్సిందని, స్థానిక అటవీ అధికారులు చెక్ పోస్ట్ ల వద్ద స్థానికులతో దురుసుగా ప్రవర్తించడం, అడ్డగోలుగా సెస్ వసూళ్లు చేయడం స్థానికులను కూడా గుర్తింపు కార్డులు అడుగుతుండటంతో, జన్నారం మండలం, తెలంగాణ రాష్ట్రం, భారత దేశంలో ఉందా! లేకపోతే వేరే దేశంలో ఉన్న అనే ఆలోచనకు రావడం జరుగుతుందని, అంతేకాకుండా జన్నారం మండలం జగిత్యాల, నిర్మల్, ఆదిలాబాద్ మూడు జిల్లాలతో సరిహద్దును పంచుకుంటూ అభివృద్ధి చెందడానికి ఎంత అవకాశం ఉన్న కూడా అటవీ శాఖ విధిస్తున్నా ఈ అనవసరమైన ఆంక్షల వల్ల అభివృద్ధికి నోచుకోవడం లేదని అన్నారు, ఇన్ని రోజులు ఒప్పిక పట్టిన మండల ప్రజలు గత కొన్ని రోజుల నుండి అటవీ శాఖ అధికారులు చేస్తున్నా చర్యల కారణంగా జేఏసీ గా ఏర్పడి గత కొన్ని రోజుల ఆందోళన కార్యక్రమాలకు కూడా పిలుపునిచ్చారు,








గురువారం సొనాల మండలం mro ఎంపిడిఒ కార్యాలయం లను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా.

# ఇంద్రవెల్లి లో ప్రజావాణి..బహిరంగ విచారణ..




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ తెలంగాణ రాష్ట్రం లో మొదటి సారిగా మండల స్థాయిలో ప్రారంభం ఆయిన మండల స్థాయి ప్రజావాణి పైలెట్ కార్యక్రమం లో గతం వారం పది రోజుల నుండి పిర్యాదు దారులు చెప్పుకున్న సమస్యల గురించి వాటి పరిష్కారం గురించి ఈ రోజు ఇంద్రవెల్లి మండల పరిషత్ కార్యాలయంలో బహిరంగ విచారణ జరిగింది.... ఈ సందర్భంగా గురువారం జిల్లా కలెక్టర్ రాజ శ్రీ షా , సబ్ కలెక్టర్ యువరాజ్,, ట్రైనీ కలెక్టర్. అభి గ్యాన్, అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు....వందల సంఖ్యలో పిర్యాదు దారులు పాల్గొన్నారు. వరుసగా ఒక్కొక్క పిర్యాడుదారులు తమ సమస్యను చెప్పటం వెంటనే సంభందించిన అధికారులు స్పందించటం జరిగింది...గ్యాస్ సబ్సిడీ లాంటి కొన్ని సమస్యలు అక్కడికక్కడే కూడా పరిష్కారం అయ్యాయి.ఎక్కువగా రుణ మాఫీ కాకపోవటం,భూమి పట్ట కాకపోవటం, ROFR విరాసత్,ఆసరా పెన్షన్లు, విద్యుత్ సబ్సిడీ,జాతీయ కుటుంబ ప్రయోజన పథకం రాకపోవటం లాంటి సమస్యలు దరఖాస్తు దారులు చెప్పారు. కలెక్టర్ గారు మాట్లాడుతూ రాష్ట్రం లో మొట్టమొదటి సారిగా ప్రజావాణి మండల స్థాయిలో మన అదిలాబాద్ జిల్లాలోనే ప్రారంభం అయ్యింది అని సమస్యలతో ఉన్న ప్రజలు జిల్లా కేంద్రానికి,హైదరాబాద్ లాంటి దూర ప్రయాణాలు చేసి సమస్యలు చెప్పవలసిన అవసరం లేకుండా దగ్గరలో ఉన్న మండల కేంద్రము లో చెప్పుకునే అవకాశం మళ్ళీ నెలలో రెండు సార్లు దరఖాస్తు చేసుకున్న ప్రజలు,అధికారులు ఒకే సారి కలుసుకుని పబ్లిక్ హియరింగ్(ప్రజా విచారణ) అనేది మొదటి సరిగా వచ్చిన అవకాశమని అందరూ దీనిని సద్వినియోగం చేసుకుని సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. మండల స్థాయి ప్రజావాణి పైలెట్ లో మండలం లో 251 మంది దరఖాస్తు పెట్టుకున్నారు దీంట్లో సుమారు గా 200 మంది ఈ రోజు బహిరంగ విచారణ లో పాల్గొన్నారు ముఖ్యంగా ఇందులో ప్రజాపాలన లోని గ్యాస్ సబ్సిడీ, గృహజ్యోతి 0 విద్యుత్ బిల్, రుణమాఫీ సమస్యలు, అటవీ హక్కుల సమస్యలు, రేషన్ ఇంకా పెన్షన్ డిలీట్ సమస్యలు ఈ కార్యక్రమాన్ని DRDA పీడీ. రవీందర్, ,కిసాన్ మిత్ర రాష్ట్ర కో ఆర్డినేటర్ శ్రీ హర్ష ,సమన్వయం చేశారు, ఈ కార్యక్రమంలో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సామాజిక కార్యకర్తలు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

# ఎస్సీ వర్గీకరణ మాదిగ జాతికి ఎంతో మేలు జరుగుతుంది

జుక్కల్ : అమృత్ తెలంగాణ:ఈరోజు హైదరాబాద్ లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి అధ్యక్షతన జరిగిన సీఎల్పీ సమావేశంలో కులగణన సర్వే ,ఎస్సీ వర్గీకరణపై చేపట్టిన చర్చలో పాల్గొన్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు గారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ఎన్నో ఏళ్లుగా నానబెట్టి నానబెట్టి ఇవ్వకుండా వెల్లూర మాదిగలకు మోసం చేయడం రాజకీయ నాయకుల పరిపాటిగా మారింది . అనేక పోరాటాలు చేసినప్పటికీ ఏ ప్రభుత్వము స్పందించలేదు , ప్రస్తుతము ఎస్సీ వర్గీకరణ చేయడం వలన రాష్ట్ర ప్రభుత్వం కూడా ముఖ్యమంత్రి గారు స్పందించి ఎస్సీ వర్గీకరణ చాలా అమూల్యమైనదని భావించి మద్దతు పలకడం మాదిగ లకు చాలా ఉపయుక్తంగా



మారిందని , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగ జాతి నాయకులు ఎప్పటికీ రుణపడి ఉంటామని సమావేశంలో తెలియజేశారు.

# జాన్వీకపూర్ కి మళ్లీ షాక్ ఇచ్చిన యూనిట్!



ఆ సినిమా విడుదల వాయిదాతో జాన్వీ కపూర్ ఇబ్బంది పడుతోందా? కొత్త ఏడాది ఆరంభంలోనే అమ్మడికి ఇక్కట్లు తప్పడం లేదా? అంటే సన్నివేశం అలాగే కనిపిస్తోంది ఆ సినిమా విడుదల వాయిదాతో జాన్వీ కపూర్ ఇబ్బంది పడుతోందా? కొత్త ఏడాది ఆరంభంలోనే అమ్మడికి ఇక్కట్లు తప్పడం లేదా? అంటే సన్నివేశం అలాగే కనిపిస్తోంది. ప్రస్తుతం జాన్వీ కపూర్ లో బాలీవుడ్ లో 'పరమ్ సుందరి', 'సన్నీ సంస్కారీకి తులసీ కుమారీ'లో నటిస్తోంది. వీటితో పాటు తెలుగులో రామ్ చరణ్ హీరోగా నటిస్తోన్న 16వ చిత్రంలోనూ నటిస్తోంది. అయితే ఏప్రిల్ లో రిలీజ్ కావాల్సిన 'సన్నీ సంస్కారి కీ తులసి కుమారీ' మరోసారి వాయిదా పడింది. అనుకున్న టైమ్ లో షూటింగ్ పూర్తి కాకపోవడంతో వాయిదా వేసారు. ఈ సినిమా ఇంకా 25 రోజులు షూటింగ్ పూర్తి చేయాల్సి ఉంది. దీంతో ఈ సినిమా ఎప్పుడు షూటింగ్ పూర్తవుతుంది? ఎప్పుడు రిలీజ్ అవుతుంది? అన్న దానిపై మరోసారి నీలి నీడలు కమ్ముకున్నాయి. అయితే ఈ సినిమా ఇలా వాయిదా పడటం కారణంగా జాన్వీ కి ఇతర సినిమాలతో డేట్లు క్లాష్ అవుతున్నాయట. ముఖ్యంగా రామ్ చరణ్ తో నటిస్తోన్న సినిమా షూటింగ్ కి అంతరాయం ఏర్పడుతుందట. జాన్వీ కపూర్ 25 రోజుల్లో 15 రోజుల పాటు కంటున్యూగా షూటింగ్ కి హాజరవ్వాల్సి ఉందట. అయితే చరణ్ సినిమాకి కేటాయించిన డేట్లలోనే ఈ 15 రోజులు కూడా క్లాష్ కి వస్తున్నాయట. దీంతో జాన్వీ కపూర్ కి ఏం చేయాలో అర్థం కాని సందిగ్ధంలో పడిందంటున్నారు. ఒకే సమయంలో ముంబై టూ హైదరాబాద్ తిరగడం సాధ్యం పడదు. రెండు సినిమాల షూటింగ్ ఒకే చోట అయితే ఇబ్బంది ఉండదు 'సన్నీ సంస్కారీ కి తులసీ కుమారి' షూటింగ్ లను ఇప్పటివరకూ అలాగే బ్యాలెన్స్ చేసుకుంటూ వచ్చింది. కానీ రామ్ చరణ్ సినిమా షూటింగ్ హైదరాబాద్ లో జరుగుతుంది కాబట్టి వీలు పడదు. ఈ నేపథ్యంలో డేట్లు క్లాష్ అవ్వకుండా చరణ్ మేకర్స్ నో, హిందీ సినిమా వాళ్లనే సర్దుబాటు చేయమని అడగాల్సిన పరిస్థితి. డిలే కారణంగా వాయిదా వేసారు కాబట్టి ఈ విషయంలో బాలీవుడ్ మేకర్సే వెనక్కి తగ్గాల్సి ఉంటుంది. ఇప్పటికే చరణ్ సినిమాకి సంబంధించి జాన్వీ షెడ్యూల్ ఫిక్స్ అయింది.

# టెంపర్ బ్యూటీ మరణ వార్తలు.. అసలు మ్యాటర్ ఇదే!

నోరా ఫతేహి గురించి తెలుసుకునేందుకు చాలా మంది ఆమెను సోషల్ మీడియా ద్వారా పలకరించారు. పుట్టిన రోజు వేడుకల్లో భాగంగా బంగీ జంపింగ్ చేసేందుకు ప్రయత్నించిన నోరా ఫతేహి ప్రమాదవశాత్తు మరణించింది అంటూ సోషల్ మీడియాలో పుకార్లు వచ్చాయి. అందుకు సంబంధించిన ఒక వీడియో సైతం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. అడవిలో చేసిన ఆ జంపింగ్ సమయంలో ప్రమాదం జరిగి మహిళ కింద పడ్డట్టుగా వీడియోలో ఉంది. ఆ వీడియోలో ఉన్న వ్యక్తి నోరా ఫతేహి అన్నట్లు అనిపిస్తుంది. దాంతో ఆమె ఫ్యాన్స్‌తో పాటు నెటిజన్స్ అంతా షాక్ అయ్యారు. నోరా ఫతేహి గురించి తెలుసుకునేందుకు చాలా మంది ఆమెను సోషల్ మీడియా ద్వారా పలకరించారు దుల్లగొడుతున్నాం ప్రమాదం జరిగినట్లు చూపించిన వీడియో మార్ఫింగ్ అయ్యి ఉంటుందని మొదటి నుంచి కొందరు అంటున్నా, అలా చేయాల్సిన అవసరం ఎవరికి ఉందని కొందరు ఆందోళన వ్యక్తం చేశారు. మొత్తంగా ఎన్టీఆర్ టెంపర్ సినిమాలో ఐటెం సాంగ్ చేసి తెలుగు ప్రేక్షకులకు సైతం సుపరిచితురాలైన బాలీవుడ్ బ్యూటీ నోరా ఫతేహి చనిపోయిందనే వార్తలు ప్రముఖంగా వచ్చాయి. కొన్ని గంటల్లోనే వార్తలు దావానంలా వ్యాప్తి చెందడంతో వెంటనే ఆమె టీం స్పందించింది. సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను నమ్మవద్దు అంటూ వారు పేర్కొన్నారు. ఆ వీడియోలో ఉన్నది నోరా కాదని వారు క్లారిటీ ఇచ్చారు. ప్రస్తుతం నోరా ఫతేహీ తన పుట్టిన రోజు వేడుకలను జరుపుకుంటుంది. సోషల్ మీడియా ద్వారా తన పుట్టిన రోజుకు సంబంధించిన ఫోటోలను వీడియోలను షేర్ చేస్తూ వచ్చింది. దాంతో సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం నిజం కాదని మరోసారి క్లారిటీ వచ్చింది. కొందరు కావాలని ఆ వీడియోను మార్ఫింగ్ చేశారని, అలాంటి పనులు చేయడం ద్వారా సెలబ్రెటీల అటెన్షన్ దక్కించుకోవచ్చు అని భావిస్తున్నారేమో. కానీ పుకార్లను వ్యాప్తి చెందించడం ద్వారా సదరు సెలబ్రెటీ ఫ్యాన్స్, సన్నిహితులు ఎంతో ఆందోళనకు గురి అవుతారనే విషయాన్ని గుర్తించాల్సిన అవసరం ఉంది కెనడాలోని టొరంటోలో పుట్టిన నోరా ఫతేహి బాలీవుడ్‌లో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చి సక్సెస్‌లను దక్కించుకుంది. మొరాకో



సంతతికి చెందిన ఫ్యామిలీలో పుట్టిన నోరా ఫతేహి యార్క్ విశ్వవిద్యాలయంలో రాజకీయ శాస్త్రంలో అంతర్జాతీయ సంబంధాలను అభ్యసించి గ్రాడ్యుయేషన్ దక్కించుకుంది. బాలీవుడ్‌లో సినిమాలతో అలరించిన నోరా చాలా సార్లు తాను భారతీయురాలిని అనే భావన కలుగుతుందని చెప్పుకొచ్చింది. బిగ్ బాస్ 9లో పాల్గొనడం ద్వారా పాపులారిటీని సొంతం చేసుకుంది. ప్రస్తుతం కాంచన 4 సినిమాతో పాటు మరో రెండు మూడు సినిమాల్లో నటిస్తోంది. తెలుగు ప్రేక్షకులకు ఐటెం సాంగ్స్‌తో చేరువ అయిన నోరా ఫతేహీ టాలీవుడ్‌లో ముందు ముందు మరిన్ని సినిమాల్లో నటించాలని కోరుకుంటున్నట్లు చెప్పుకొచ్చింది.

# చెప్పుతో కొట్టాల్సింది.. 'దంగల్' నటికి నిర్మాత సలహా!

అయితే టాలీవుడ్ లో కాస్టింగ్ ఏజెంట్లు 'ఏదైనా చేయడానికి సిద్ధంగా ఉన్నావా?' అని పదే పదే రెచ్చగొట్టారని ఫాతిమా వ్యాఖ్యానించారు. 'దంగల్' ఫేం ఫాతిమా సనా షేక్ దక్షిణాదిన తనకు కాస్టింగ్ కౌచ్ ఎదురైందని వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. అయితే ఆ సమయంలో నిర్మాతను చెప్పుతో కొట్టాల్సిందని తెలుగు నిర్మాత ముత్యాల రాందాస్ అన్నారు. కమిట్ మెంట్ అడిగిన నిర్మాతను నిలదీయాల్సిందని, చెప్పుతో కొట్టి, ఆ తర్వాత వేధింపుల నిరోధక కమిటీకి ఫిర్యాదు చేసి ఉండాల్సిందని రాందాస్ అన్నారు. తెలుగు సినీపరిశ్రమలో లైంగిక వేధింపుల అంశంలో బాధితుల తరపున కమిటీలు పని చేస్తున్నాయని కూడా ముత్యాల రాందాస్ తెలిపారు. ఆమిర్ ఖాన్ 'దంగల్' చిత్రంతో ఆరంగేట్రం చేసిన ఫాతిమా సనా షేక్, టాలీవుడ్‌లో కాస్టింగ్ కౌచ్ గురించి కొన్ని సంచలన వ్యాఖ్యలు చేసారు. ఫాతిమా బాలీవుడ్ బబుల్ తో మాట్లాడుతున్న ఇంటర్వ్యూ క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. దక్షిణాదిన నిర్మాతలు, కాస్టింగ్ ఏజెంట్లతో తన అనుభవాలను షేర్ చేసుకుంది. తాను బాలీవుడ్ లో అడుగుపెట్టక ముందు అవకాశాల కోసం తొలిగా దక్షిణాదిన ప్రయత్నించానని, అక్కడ నటిస్తే బాలీవుడ్ లో అవకాశాలు సులువుగా వస్తాయని ఆశించానని ఫాతిమా అన్నారు. మరో మసాలా సినిమాకి సీక్వెల్! అయితే టాలీవుడ్ లో కాస్టింగ్ ఏజెంట్లు 'ఏదైనా చేయడానికి సిద్ధంగా ఉన్నావా?' అని పదే పదే రెచ్చగొట్టారని ఫాతిమా వ్యాఖ్యానించారు. నేను కష్టపడి పనిచేస్తానని, పాత్రకు అవసరమైనది చేస్తానని వారికి చెప్పానని తెలిపింది. అయినా కాస్టింగ్ ఏజెంట్ పదే పదే అదే విషయం రిపీట్ చేసాడు. నేను మూగదానిని అయిపోయాను అని ఫాతిమా అన్నారు. హైదరాబాద్ లో పెద్ద, చిన్న నిర్మాతలు కాస్టింగ్ కౌచ్ గురించి చాలా బహిరంగంగా మాట్లాడుతారని తెలిపింది.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# నేను ఇడ్లీ బ్యూటీని..మూడు పూటలైనా నో ప్రోబ్లమ్!



సంవత్సరాలుగా సినిమాలు సెట్స్ లో షూటింగ్ దశలోనే ఉన్నాయి. నిధి అగర్వాల్ కెరీర్ లో నెమ్మదిగా సాగుతోన్న సంగతి తెలిసిందే. చెప్పుకోవడానికి చేతిలో 'హరి హర వీరమల్లు', 'రాజాసాబ్' లాంటి అగ్ర హీరోల చిత్రాలున్నా? వాటి రిలీజ్ విషయానికి వచ్చే సరికే ఏం చెప్పాలో తెలియని పరిస్థితి. సంవత్సరాలుగా సినిమాలు సెట్స్ లో షూటింగ్ దశలోనే ఉన్నాయి. ఆ ప్రాజెక్ట్ లపై నిధి చాలా ఆశలు పెట్టుకుంది. వాటితో సక్సెస్ అందుకుని బిజీ భామగా మారాలని చూస్తోంది. మరి ఈ ప్రయత్నం ఎంత వరకూ సక్సెస్ అవుతుందో చూడాలి. ఏం జరుగుతుంది? రెండు సినిమాలపై అంచనాలైతే భారీగా ఉన్నాయి. సక్సెస్ అయితే నిధి కి కలిసొచ్చే అవకాశాలు ఎక్కువ గానే ఉన్నాయి. ఆ సంగతి పక్కన బెడితే తాజాగా నిధి అగర్వాల్ కి ఇడ్లీ అంటే ఎంత ఇష్టమో ఎంత ఇష్టమో బయటకు వచ్చింది. ఆహార పదార్థాల్లో ఏది ఇష్టం అంటే? అమ్మడు వెంటనే ఇడ్లీ అని సమాధానం ఇచ్చింది. ఇడ్లీ ఉదయమే కాదు..మధ్యాహ్నం లంచ్ లో ...రాత్రి డిన్నర్ లో పెట్టినా ఇష్టంగా ఆరగిస్తుందిట. ఇంట్లో ఇడ్లీ ఉంటే ఇంకే పదార్థాలు అవసరం లేదుట. మూడు పూటలు ఇడ్లీ తినేసి సంతోషంగా ఉంటానంటోంది. సాధారణంగా ఇడ్లీ అంటే చాలా మంది ఇష్టడరు. కానీ నిధి అగర్వాల్ మాత్రం అలాంటి వాళ్లకు భిన్నం అంటోంది. ఇడ్లీ ఆరోగ్యానికి మంచిందంటోంది. ఇడ్లీ ఎక్కడ చూసినా నోరూరిపోతుందిట. ఇడ్లీ తర్వాత ఫ్రెంచ్ ఫ్రైస్ వీక్ నెస్ గా చెప్పుకొచ్చింది. డైటింగ్ వల్ల వాటికి దూరంగా ఉండాల్సి వచ్చినప్పుడు చాలా బాధపడుతుందిట.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com